# అవగాహన

**-విరూరు రుక్మిణి**

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ కిటకిటలాడిపోతోంది. అది ఆగస్టు నెల. అమెరికాలో ఫాల్‌సెషన్ ప్రారంభం అయ్యే టైము. స్టూడెంట్లు వెళ్ళే టైమది. అమెరికా కలలు సాకారమవబోతున్నాయని సంతోషం ఒకవైపు, అయినవారందరినీ విడిచి వెళ్లాలనే దుఃఖం మరొకవైపు కలసి అందరి కళ్లల్లోనూ కన్నీళ్ళే.

ఊరికి వెళ్ళేవారు ఒకరైతే చూడడానికి వచ్చేవారు పదిమంది. ఆనంద్ విషయంలో అయితే ఈ సంఖ్య మరీ ఎక్కువ. ఇంతవరకూ వారి కుటుంబంలో విదేశాలకు వెళ్లినవాళ్లే లేరు. విదేశాలేంటి, అసలు విమానం ఎక్కినవాళ్ళే లేరు. అందుకనే ఆనంద్‌కు వీడ్కోలు అన్న నెపంతో వచ్చిన వాళ్ళ సంఖ్యే ఎక్కువ. పిల్లలకు విమానం చూపిస్తామని వచ్చిన సగంమంది పెద్దలు పిల్లలకంటే ఆశ్చర్యంతో విమానం ఎగరడం చూస్తున్నారు. ఆనంద్ స్నేహితులు కొందరు వచ్చారు పూలగుత్తులు తీసుకుని.

"ఒరేయ్! మాకేదైనా ఛాన్స్ తగులుతుందేమో చూడు. అక్కడికి పోగానే మమ్మల్ని మరచిపోకు. ఇదిగో మా ఇంటి అడ్రస్" అంటూ జేబులో కాగితాలు కుక్కుతున్నారు.

వాళ్లందరినీ నెమ్మదిగా వదిలించుకుని తన వాళ్ళ దగ్గరకి వచ్చాడు. తల్లీ, తమ్ముడు, చెల్లెలి దగ్గర వీడ్కోలు తీసుకుని "వస్తా పిన్నీ, వెళ్లొస్తా మావయ్యా" అంటూ రైలింగ్ అటువైపుకు వెళ్లాడు ఆనంద్. ముందు సామాను చెకింగ్ చేయించి తరువాత తానే సెక్యూరిటీ చెక్‌కు వెళ్లాడు.

'అదిగో వాడే, ఆ ఆకుపచ్చ సల్వారు సూటు అమ్మాయి వెనకాల... అదిగో ఆ బ్రౌన్ కలర్ బ్యాగ్ వాడిదే' అంటూ కంటికానినంతవరకూ చూస్తూ నిల్చున్నారు అందరు.

ఉమ్మడి కుటుంబంలో పెరగడంవల్లనో, చిన్నప్పుడే తండ్రి పోవడంవల్లనో, చదువులో చాలా చురుగ్గా ఉండడంవల్లనో ఆనందంటే అందరికీ అభిమానం. కానీ కుటుంబంలో కొందరు అబ్బాయిలకు మాత్రం ఆనందంటే కోపం. అన్నింటికీ ఈ ఆనంద్‌గాడితోనే పోలుస్తారు. వీడొక్కడే పెద్ద మొనగాడైనట్లు అనుకునేవారు. అయినా ఈరోజు వాళ్ళు కూడా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు రేపు కాలేజీలో అందరితోనూ ఎయిర్‌పోర్ట్ విశేషాలు గొప్పగా చెప్పుకోవచ్చునని.

★★★


అందరినీ వదిలి అమెరికాలో అడుగు పెట్టగానే ఒడ్డున పడ్డ చేపలా విలవిలలాడిపోయాడు కొన్నిరోజులు. ఏం తినాలో తెలీదు. తినగూడనివేవో అస్సలు తెలియడంలేదు. అయినా తిండి వస్తువులు ఇన్ని రకాలున్నాయా! ఎన్ని షెల్ఫులో. చాకలేట్లే ఓ వంద రకాలున్నాయేమో! అయినా ఎందులో ఏం కలుపుతారో! ఏదో ఊరగాయ మాదిరి వున్న ఒక సీసా తీసి పరీక్షగా దాంట్లో వేసిన పదార్థమేమిటో శ్రద్ధగా చదువుతున్నాడు.

సరిగ్గా అప్పుడే తటస్థపడింది సాండ్రా.

"మే ఐ హెల్ప్ యూ" అని అడిగింది.


"ఇందులో నాన్‌వెజిటేరియన్ ఏమీ కలపలేదు కదా" అని అడిగాడు.

"ఓ యూ వాంట్ వెజిటేరియన్" అంటూ వేరే కౌంటర్ వద్దకు తీసుకెళ్లింది. అందులో ఇండియన్ వస్తువులు కూడా ఉండడంతో ప్రాణం లేచొచ్చింది ఆనంద్‌కు. సాక్షాత్తు దేవతే దిగివచ్చి తనకు సహాయం చేసిందని అనుకున్నాడు. లేకుంటే వారంరోజులుగా అరటిపండ్లు, పాలు, బ్రెడ్‌లతోనే కడుపు నింపుకుంటున్నాడు. తెలిసినవాళ్ళు ఎవరూలేరు. ఉన్న ఒకరిద్దరిని అడగాలంటే మొహమాటం. ఇంత దూరం అమెరికాకు వచ్చి ఇంకా మడి కట్టుకుని కూర్చున్నావా అని నవ్వుతారేమోనని భయం. అదీగాక ఇండియాలోనే ఒకసారి కాలేజీలో పిల్లలు తనతో మాంసం తినిపించాలని చేసిన ప్రయత్నాలు గుర్తుకు వస్తే ఇప్పటికీ భయమేస్తుంది. అందుకే ఈ పిల్లెవరో తన పాలిట దేవత అనుకుంటూ కావలసినవన్నీ తన షాపింగ్ బుట్టలో వేసుకున్నాడు. తరువాత ఒక్కొక్కటే ధరలు



చూచుకుంటూ వాటిని మన రూపాయల్లోకి మార్చి చూసుకుని 'అమ్మబాబోయ్' అని షాపింగ్ బుట్టలోని సరుకులు కొన్ని మళ్ళీ కౌంటర్‌లోనే పెట్టేసి షాపింగ్ ముగించుకుని రూముకి వచ్చిపడ్డాడు.

సాంద్రాను అడపాతడపా సూపర్ మార్కెట్‌లో కలుస్తూ ఉండేవాడు. అట్లా జరిగిన పరిచయం ఎప్పుడు స్నేహపరిధిని దాటి ప్రేమలోకి దారి తీసిందో వాళ్ళకే తెలియదు. సాంద్రాను చూడకుండా ఉండలేక పోయేవాడు. నలుగురిలో మసలిన మనిషేమో మనుష్య సాంగత్యంకోసం తపించిపోయేవాడు. ఎవరికి వారే యమునాతీరేగా ఉండే ఆ దేశంలో తీయని పలకరింపుకు కూడా ముఖం వాచిపోయే పరిస్థితుల్లో సాంద్రా మాట ఎడారిలో ఒయాసిస్సులాగా సేద తీర్చేది. కానీ పెళ్లి అనుకుంటే మాత్రం భయం వేసేది తమ ఉమ్మడి కుటుంబంలో ఈ అమ్మాయి ఎట్లా ఇముడుతుందా అని. కానీ ఆత్మీయంగా పలకరించే ఆ అమ్మాయిని వదులుకోవడం కూడా కష్టంగానే అనిపించేది. దానికితోడు తన చదువు ఐపోవస్తున్నదని తెలిసి సాంద్రా కూడా అడపాతడపా పెళ్లి ప్రస్తావన తెచ్చేది. తను ఇండియాకు వాపస్ వెళ్లకమునుపే అమ్మనొక్కసారి ఇక్కడకు పిలిపించి పెళ్లి మాట మాట్లాడాలనుకున్నాడు. ఒక్కసారి రమ్మని మారం చేయసాగాడు.



"ఆ దేశాలకు నేనెట్లా వస్తానురా ఇక్కడి హైదరాబాద్ తెలుగే అర్థం కాక ఛస్తుంటేనూ. ఆ ఇంగ్లీషు నావల్లేమవుతుంది. అసలు హైదరాబాద్ వచ్చేవరకు సిటీబస్సే ఎరుగను కదా. ఆ విమానంలో నేనెట్లా ఎక్కేది? అంత వంటరితనం అనిపిస్తే నీ తమ్ముడ్ని, చెల్లెల్ని పిలిపించుకో. అంతగా అయితే వాళ్లతోపాటు నేనూ వస్తాలే" అని కొట్టేస్తూ వచ్చింది.


ఇంట్లో ఆమె అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములు అందరూ "ఎంత అదృష్టమే నీది. కొడుకు రమ్మని బ్రతిమిలాడుతున్నాడు. అయినా పోయొచ్చిన వాళ్లంతా నీకంటే గొప్పోళ్లా? పక్క వీధి సుబ్బమ్మ పట్టుమని పది తెలుగు మాటలు కూడా సరిగ్గా మాట్లాడేదికాదు. ఇప్పుడు చూడు 'యా...యా' అంటూ ఎలా తలూపుకుంటూ మాట్లాడుతోందో!" ఇలా ఇంట్లో వారి పోరు.

సరిత, హరి ఇద్దరూ "అమ్మా! అన్నయ్య రమ్మంటున్నాడుగదే. పోయొద్దామే" అని ఒక్కటే గొడవ. వీరితోపాటు ఆనంద్ కూడా కాదు కూడదని పట్టుపట్టడంతో 'సరేలేరా' అనేసింది.

వీసాకు అప్లై చేస్తే మాణిక్యమ్మకు మాత్రం వీసా వచ్చింది. పిల్లలిద్దరిదీ రిజెక్ట్ అయింది. ముందుగానే టిక్కెట్లు బ్లాక్ చేసి పెట్టుకున్నారేమో హరి, సరిత బాగా డిసప్పాయింట్ అయ్యారు. ఇంకొన్ని పేపర్లతో మళ్లీ అప్లై చేసారు.

ఈ లోపల అమ్మే వచ్చేస్తోంది అని ఎంతో ఉత్సాహంతో సాంద్రాతో చెప్పాడు. ఎప్పటికైనా ఈ పరిస్థితి ఎదుర్కోవలసిందేగదా అని లేని ఉత్సాహంతో ఆమె రాకకు ఎదురు చూస్తున్నట్లు మెలగసాగింది.

పద్దెనిమిది సంవత్సరాలు రాగానే ఆడపిల్ల అయినా, మగవాడైనా వేరేగా ఉండడం వాళ్ల అలవాటు. ఆనంద్ ఏమిటో అమ్మా అమ్మా అని కలవరిస్తుంటాడు. రేపు పెళ్లయినా ఇలాగే ఉంటాడా? ఏమిటో ఆనంద్‌ను వదులుకోవాలన్నా మనసు రావడంలేదు. తన బోటి స్కూల్ డ్రాపవుట్, సూపర్ మార్కెట్‌లో పనిచేసే పిల్లకు ఇంత బాగా చదువుకున్న ఇంజనీర్, మంచి ఫ్యూచర్ వున్న పిల్లవాడు చచ్చినా దొరకడు. ఏంటో లవ్ మ్యారేజెస్ అంటారుగానీ తమకు ఇట్లాంటి చదువుకున్న హైక్లాసు తెల్లవాళ్లతో కలిసే ఆపర్చునిటీస్ తక్కువ. ఇక పెళ్లి ప్రశ్నేలేదు. ఇండియా అయితే ఏంటో కాస్టు సిస్టమ్ అని ఆనంద్ చెప్తాడు. కానీ ఇక్కడ



## సహజమైన పాత్ర

చమేలీ లాంటి సినిమాలో నటించడానికి ఎలా ఒప్పుకున్నారూ అని కరీనా కపూర్‌ని అడిగితే– ఆ సినిమాలో కూడా ఓ మంచి పాత్ర వుంది. వేశ్య అని అంతా సింపుల్‌గా కొట్టిపారేసినా వాళ్లవి కూడా ఓ రకమైన జీవితాలే. పైగా ఈ 'చమేలీ'లో సాధారణ హిందీ చిత్రాల్లో చూపించే విధంగా వేశ్యని చూపించకుండా, సహజత్వానికి దగ్గరగా పాటలూ డాన్సులూ లాంటివి అతి విన్యాసాలు ఎక్కువ లేకుండా తీయడం వల్ల, నటనకు అవకాశం వుంటుందని ఆ పాత్రని ఒప్పుకున్నాను. ఇలాంటి వేశ్య పాత్ర వేస్తే నా కెరీర్‌కి మైనస్ అవుతుందని చాలామంది భయపెట్టారు. కానీ నేనలా అనుకోవడం లేదు– అని డేరింగ్‌గా జవాబిస్తోంది కరీనా. సినిమా చూస్తే ఈ సంగతి తెలుస్తుంది అంటోంది కరీనా.

మాత్రం ఎవరి సోషియల్ సర్కిల్స్ వాళ్లకు లేవా? బాగా డబ్బున్న చదువుకున్న అబ్బాయిలు తమ లాంటి సేల్స్‌గర్ల్స్‌కు దొరుకుతారా? ఇవన్నీ ఒక ఎత్తు. వీళ్ళు పెళ్లిళ్లకు ఎంత ఇంపార్టెన్స్ ఇస్తారు? ఈ డైవోర్సు బెడదలుండవు. పైగా రోజూ ఇంటికెళ్లే సరికి డౌటే తన మొగుడు ఈ రోజు ఇంటికి వస్తాడా రాడా అని. ఏం బతుకులు తమవి. ఈ ఇండియన్స్ అందరూ ఒకసారి పెళ్లయిపోతే ఎంత నిశ్చింతగా ఉంటారు?

భర్తను వదిలేసి నెలలు నెలలు దేశానికి వెళ్లిపోతారు. భర్త ఇంకెవరినైనా చూసుకుంటాడని వారికేం భయంలేదు. తమకో... ఒకసారి పెళ్లయిపోతే ఆ సంసారాన్ని నిలుపుకోవడానికి ఎన్ని అవస్థలు! తల్లి దగ్గరికైనా నాలుగురోజులు వెళ్ళే ప్రశ్నేలేదు. భయం... ఎప్పుడూ భయమే. అందుకే ఆనంద్‌ను అంత సులభంగా వదులుకోకూడదు. ఇలాంటి ఆలోచనలతోనే లేని ఉత్సాహం నటిస్తోంది సాంద్రా.

***

అనుకోకుండా రెండవసారి ఎంబసీకి వెళ్లినప్పుడు హరికి, స్రవంతికి కూడా వీసా దొరికింది. ఆ రోజు డిసెంబర్ 26. క్రిస్మస్ కాగానే ఎంబసీ తెరిచిన మొదటిరోజు మొట్టమొదటి కాండిడేట్లు వీళ్ళే.

"అందరికీ ఆనందం పంచే మా పండుగ కాగానే మొదట మీరే వచ్చారు. మీ మనసు నొప్పించదలచుకోలేదు. వెళ్లండి. వెళ్లి మీ కుటుంబమంతా ఎంజాయ్ చేయండి" అంటూ వారికి వీసా ఇచ్చేసాడు.

ఎట్లాగూ టిక్కెట్లు బ్లాక్ అయి ఉన్నాయి. ఇంక వారి ఆనందానికి అంతేలేదు.

"అమ్మా! అన్నయ్యకు ఫోన్ చేసి చెబుదామే" అని అన్నారు.

"ఎందుకు డబ్బు దండగ. ఎట్లాగూ నాకోసం స్టేషన్‌కు వస్తాడుకదా. వూరుకోండి" అని మందలించింది మాణిక్యమ్మ.

"స్టేషన్ కాదమ్మా ఏర్‌పోర్ట్. ఎన్నిసార్లు చెప్పినా వినవు!"

"ఏదైతే నేంరా. వంన వెొక్కడికి వస్తామో వాడికి తెలుసుకదా. అది చాలు. అయినా ఈ విమానంలో రైలు బండి మాదిరి అన్ని వసతులు ఉన్నాయో లేవో , వున్నా నిలంవ కుండా పోతూనే వుంటుందట గదా. మరి అట్లాంటప్పుడు ఎలా? రైల్లోనే పడిపోతామని భయమవుతుందికదా. మరి అంత ఎత్తు నుండి పడితే ఎట్లా? ఎవరినైనా అడుగుదామంటే తమింట్లో రైలెక్కిన వాళ్లే తక్కువ. ఇంకెవరని అడిగేది?

పిల్లలేమో తెగ ముచ్చట పడుతున్నారుగానీ వాళ్ల మొహం వాళ్ళు మాత్రం మొన్న ఆనందు అమెరికాకు వెళ్లినప్పుడే కదా విమానం చూసింది. వాళ్లకు మాత్రం ఏం తెలుసని వాళ్లను అడగడానికి. ఎందుకైనా మంచిది కొంచెం మెంతులు పెరుగు తిని ఆ విమానమేదో ఎక్కితే ఆ బాధైనా ఉండదు. ఇంకా ఏమేం చేయాలో అని ఆలోచిస్తూ ఉండిపోయింది.

***

అమ్మ కోసం ఎదురుచూస్తున్న ఆనంద్‌కు తమ్ముడు, చెల్లెలు కూడా కనిపించడంతో బోలెడంత ఆశ్చర్యం, ఆనందం కలిగినా ఎక్కడో కొంత నిరుత్సాహం.

అమ్మతో మనసు విప్పి మాట్లాడగలనా? అని సందేహం. ఈ పిల్లలిద్దరూ ఏమైనా అడ్డు తగులుతారేమోనని ఆందోళన. మొత్తానికి అన్నిరకాల భావాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా వారిని సాదరంగా ఇంటికి తీసుకువెళ్లారు.

దోవ పొడవునా నిర్మానుష్యమైన ఆ రోడ్లను చూస్తూ "ఒరే పెద్దోడా! ఇక్కడ మనుషులెవరూ ఉండరా?" అని అడిగింది.

"బోలెడంతమంది ఉన్నారమ్మా. కానీ మన దేశంలో మాదిరి ఇక్కడ నడిచి వెళ్ళేవాళ్ళు చాలా తక్కువ. అంతా కార్లలోనే వెళ్తారు."

"అయితే చాకలాళ్ళు, మంగలాళ్ళు కూడా ఉండరా?"

"చాకలాళ్లయితే ఉండరమ్మా. అందరికీ వాషింగ్ మెషిన్లు ఉంటాయి. మంగలాళ్లు ఉంటారు. కానీ వాళ్ళు కూడా కార్లల్లోనే పోతారు."

"ఏంటేంటి? మంగలాడికి కూడా కారా?"


"అవునమ్మా. మన పక్క ప్లాటు వాడు కూడా మంగలాడే!"

"నీకింతకన్నా మంచి పొరుగు దొరకలేదురా. హవ్వ... మామయ్యకు తెలిస్తే మనింట్లో మంచినీళ్లయినా తాగుతాడా?"

"ఎందుకు తాగడమ్మా? వీళ్ళు తెల్లదొరలు కదా. అసలు మంగలోళ్ళు కారుకదా!"

"అదీ నిజమేరా? వీళ్లందరూ అసలు ఏమిటోళ్ళురా?"

"ఇక పోనీవే ఆ గొడవ. ఈ ఇళ్ళు చూడు ఎంత శుభ్రంగా ఉన్నాయో. మనవాళ్లెవరి ఇళ్లయినా ఇంత శుభ్రంగా ఉంటాయంటావా? శుభ్రం సరేగానీ మడీ తడీ ఏమైనా ఉన్నాయిరా ఇక్కడ?"



సంభాషణ అనుకోని రూట్‌లోకి పోవడంతో "అమ్మా చూడు ఆ కనబడేదే మనిల్లు" అంటూ మాట మార్చేసాడు.

ఇల్లు చూడగానే ఆశ్చర్యపోయింది మాణిక్యమ్మ. ఎంత పొందిగ్గా వుంది ఇల్లు. వీడెప్పుడు ఇంత శుభ్రంగా ఇల్లు పెట్టుకోవడం నేర్చుకున్నాడు అని మురిసిపోయింది.

స్నానం చేసి రాగానే "అమ్మా! అన్నం తింటావా?" అనడిగాడు.

"ఏమన్నమోరా! ఆ విమానం ఎక్కినాక నిద్ర పోనీయకుండా లేపి ఏమేమో పెట్టారు. అయినా ఇప్పుడు అన్నం తినే టైమేనా? అన్నమొద్దు సున్న మొద్దు. కాస్త పడుకుంటారా? ఒక చాపో దిండూ పడేయ్"

"అమ్మా! చాపలుండవే ఇక్కడ. హాయిగా మంచంమీద పడుకో."

"మధ్యాహ్నం పూట మంచం మీద పడుకోవడం ఏమిట్రా? నీకేమైనా మతిపోయిందా? నేనెప్పుడైనా అట్లా పడుకోవడం చూసావా?"

"ఇక్కడంతే మంచం మీద పడుకోవాల్సిందే. అయినా ఇది మధ్యాహ్నం కాదు. రాత్రి తొమ్మిదయింది."

"నన్ను మరీ అంత ఆటలు పట్టించకొరేయ్. ఇంత వెలుతురుంటే రాత్రి అని బుకాయిస్తావురా"

"కాదమ్మా. ఇక్కడింతే. రాత్రి పదైనా వెలుతుంటుంది."

"పగలో రాత్రో నన్ను పడుకోనీయరా? ఇదిగో ఈ కంబళి (కార్పెట్టు) పైనే పడుకుంటాలే" ఎంత చెప్పినా వినకుండా అక్కడే పడుకుంది మాణిక్యమ్మ. అన్న, తమ్ముడు, చెల్లెలు కొంచెంసేపు కబుర్లు చెప్పుకుని భోజనంచేసి పడుకున్నారు. జెట్‌లాగ్‌తో రెండు మూడురోజులు సతమతమై ఎట్లాగో సర్దుకున్నారు.

మూడోరోజు సాయంత్రం రెడీగా ఉండండి మాల్‌కు వెళదాం అని చెప్పి వెళ్లిన ఆనంద్ వచ్చేటప్పుడు ఎవరో తెల్లపిల్లను వెంటబెట్టుకుని వచ్చాడు. ఆ పిల్ల ఆనంద్‌తో రాసుకుని పూసుకుని వస్తుంటే పెద్ద షాకే తగిలింది మాణిక్యమ్మకు. ఎంతసేపైనా ఇంటికి పోయే మాటే ఎత్తలేదు ఆ పిల్ల. పైగా అందరికీ తానే కాఫీ కలిపి ఇచ్చింది. తన వాలకం చూస్తుంటే ఇల్లంతా బాగా పరిచయం వున్నట్లే వుంది. ఒక్క వస్తువుకైనా ఆనంద్‌ను అడగనేలేదు.

అన్నీ తనే చకచకా తీసింది. అప్పుడే తోటలోంచి వచ్చిన పిల్లలిద్దరూ సాంద్రాను చూసి తడబడ్డారు. తనూ అంతే. వీళ్లెవ్వరూ అని కాబోలు ఆనంద్‌ని అడిగింది. పరిచయం చేసాడు వాళ్లను.

"అమ్మా! ఈ అమ్మాయే లేకుంటే నేనేమైపోయేవాడినో! నాకు అన్నీ తెలియజేసింది. లేకుంటే ఈపాటికి ఏ మాంసమో తినుండేవాడినేమో!"

"మా అమ్మే, మా తల్లే ఎంత ఆపద నుండి కాపాడావు మావాడిని. నీ తల్లి కడుపు చల్లగా" అంటూ దూరం నుంచే కణతలకు వేళ్ళు తగిలించి ముద్దుగా మెటికలు విరిచింది మాణిక్యమ్మ.

"వాటీజిట్! వాటీజ్ షి డూయింగ్" అమ్మ మాటలను చేష్టలను తర్జుమా చేయలేక తడబడిపోయాడు ఆనంద్. అన్న అవస్థ చూసి ముసిముసిగా నవ్వింది స్రవంతి. ఆ రోజు అక్కడే భోజనం చేసింది సాంద్రా.

అమ్మ మాత్రం వడ్డన నెపంతో వాళ్లతోపాటు భోజనం చేయలేదు. 'ఏం దేశమో ఏం మనుషులో' మనసులోనే గొణుక్కుంటూ భోజనం ముగించింది. అయినా ఎవరీ పిల్ల? వీడితో ఇంత చనువేంటి వస్తూనే అడగాలి అనుకుంటూ మేను వాల్చింది మంచంమీదే.

సాంద్రాను ఇంట్లో దింపి ఏ రాత్రికి వచ్చాడో ఏమో అందరూ నిద్రపోయారు. అమ్మను ఈ రోజు ఫేస్ చేయడం అంత మంచిగా అన్పించలేదు.

అందుకే ఆమె నిద్రపోయిందని చూసి గాఢంగా ఒక నిట్టూర్పు విడిచాడు. పొద్దున్నుంచీ సాయంత్రం వరకు పని, తరువాత వాళ్లని ఊరంతా తిప్పి చూపించడంతోనే సరిపోయింది టైమంతా. సాంద్రాను కలవడమే తక్కువైపోయింది. తను కూడా ఎందుకో అంత ఫోర్స్ చేయడంలేదు.

★★★

నెలరోజుల తరువాత ఒకరోజు తీరిగ్గా కల్సుకున్నాడు సాంద్రాను.

"ఇంకా ఉన్నారా మీ మదర్?" అనడిగింది.

"అదేమిటి ఇంకా ఉన్నారా అంటావ్. అమ్మ వాళ్ళు ఇంకా నాలుగునెలల టిక్కెట్టుతో వచ్చారు. నాలుగు నెలలు వుంటారు."

సాంద్రా మొహంలో రంగులు మారసాగాయి.

ఆనంద్ అదేదీ గుర్తించకుండా ఎంతో సంతోషంగా "రేపు మన పెళ్లయితే అమ్మ మన దగ్గరే వుంటుంది ఎప్పటికీ. స్రవంతి మాత్రం పెళ్లి కాగానే అత్తారింటికి వెళ్లిపోతుంది. కానీ హరి మాత్రం పెళ్లయినా వాడూ, వాడి భార్య మనతోనే వుంటారు. నీవు పెద్దకోడలివి కదా. అన్నీ నేర్పించాలి తనకు. ఎంత సందడో కదా మనింట్లో" అంటూ బంగారు భవిష్య

## రోబో షార్క్ చేప


చూడ్డానికి అచ్చుగుద్దినట్టు షార్క్ చేపలానే ఉంటుంది. బ్రిటన్‌లోని నేషనల్ మెరైన్ అక్వేరియమ్ వారు 'రోబో షార్క్'ను తయారుచేసి మామూలు చేపలకి తోడుగా ఈదులాడేలా సముద్రంలోకి వదిలి, వాటి కదలికలను గమనించారు. ఎలక్ట్రానిక్ మెదడు ఈ చేప తలలో అమరుస్తారు. అన్ని చేపల మధ్యా దాన్ని వదిలితే అది రోబో చేప అని చెప్తే తప్ప ఎవరికీ తెలియదు. అసలు గుర్తు పట్టరు కూడా. గంటకు 5 కి.మీ చొప్పున ఈదగలదు ఈ చేప. ఇది బ్యాటరీ ఆపరేటర్, రిమోట్ సాయంతో లోపలకి వెళ్తుంది.


## వింత ఆచారం

ప్రతీ దేశానికి రకరకాల ఆచారాలుంటాయి. ఎవరి గొప్ప వారిదే. ఫిలిప్పైన్స్‌లో జూన్ 24న తెల్లవారుజామున లేచి పందుల్ని చంపి ఒంటికి బురద పూసుకుని, అరిటాకును చుట్టుకుని రోడ్డు వెంట వెళ్తారు. నలభై సంవత్సరాలుగా ఈ ఆచారం పాటిస్తున్నారు క్రమం తప్పకుండా. ఇలా చేసి మొక్కుకుంటే తమ కోరికలు తప్పక తీరుతాయని వారి నమ్మకం.

## నో స్మోకింగ్!

ఉబ్బస వ్యాధిగ్రస్తులు మందులు వాడడం ఎంత అవసరమో, తమకున్న ధూమపాన అలవాటును త్యజించడం కూడా అంతే అవసరం అంటున్నారు డాక్టర్లు. ఆస్తమాతో ఉక్కిరిబిక్కిరయ్యే వారు ధూమపానానికి దూరంగా ఉండాలని బ్రిటిష్ సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. యూనివర్శిటీ ఆఫ్ గ్లాస్గోకి చెందిన పరిశోధకులు ఆస్తమా వ్యాధిగ్రస్తుల్ని పరీక్షించి వారిలో ధూమపానం అలవాటున్నవారికి వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉందని తేల్చారు.





## అవకాశాల్లేవ్

ఒకప్పుడు కుర్రకారుని ఉర్రూతలూగించిన ఊర్మిళా మతోండ్కర్‌కి ఇప్పుడు చేతిలో ఒక్కటంటే ఒక్కటి కూడా సినిమా లేదని బాలీవుడ్ జనాలు గుసగుసలాడుకుంటున్నారు. ఆ మాటే ఆమెతో అంటే– 'అవును, నిజంగానే నేనిప్పుడు ఏ సినిమాలోనూ నటించడం లేదు. అయితే ఏంటి?' అంటోంది ఊర్మిళ. 'నేను అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాను. అందరి అభిమానాన్ని చూరగొన్నాను. ఇంకా ఎలాంటి పాత్ర పోషిస్తే నాకు మంచి పేరొస్తుందో అలాంటి పాత్రల కోసం చూస్తున్నాను. అంతేకానీ నాకు అవకాశాలు లేక, రాక కాదు'– అని కూడా సెలవిస్తోంది ఊర్మిళ.

త్తును సాంద్రా ముందు ప్రజెంట్ చేసాడు.

అన్నీ విని మౌనంగా వెళ్లిపోయింది సాంద్రా.

ఏమైనా సరే అమ్మతో త్వరలోనే మాట్లాడాలి ఈ విషయం. ఎప్పుడు హరి, స్రవంతి ప్రక్కనుండడంతో కుదరడంలేదు. అందుకే సాంద్రా కూడా ముభావంగా వుంటోంది అనుకున్నాడు.

మరుసటిరోజు ఆఫీసుకు వచ్చింది సాంద్రా.

"నీకు బై చెప్దామని వచ్చాను" అంది ఉపోద్ఘాతము లేకుండా.


"అదేంటి అమ్మతో మాట్లాడలేదని అంత కోపమా? ఇంకా రెండునెలలు ఉంటుందికదా. తప్పక ఈ రోజే మాట్లాడతానులే."

"అది కాదు ఆనంద్. మీ కుటుంబం చూసాక, నీ అభిప్రాయాలు విన్నాక నేను మీ కుటుంబంలో ఇమడలేననిపిస్తోంది. ఇట్లా పిలవా పెట్టకుండా ఆ రావడం ఏమిటి? వచ్చినవాళ్ళు నాలుగేసి నెలలు ఇక్కడే ఉండడం ఏమిటి? పైగా పెళ్లయ్యాక మనతోనే వుండడం ఏమిటి? ఇవన్నీ మాకు అలవాటు లేవు. పైగా నాకు నచ్చదుకూడా. నా భర్త, నేను మన పిల్లలు కాకుండా మరెవ్వరైనా మనింట్లో ఉండడం అన్నదే నేను సహించలేను. చివరకు అది మా అమ్మయినా సరే.

నీ ఆలోచనలు, ప్లాన్లు అన్నీ మీవాళ్ళ చుట్టూరా అల్లుకుని ఉన్నాయి. నిన్ను వాళ్ళ నుండి విడదీయడం కూడా భావ్యమనిపించడంలేదు. ఒక వేళ అలా చేసినా నీవు సంతోషంగా ఉండలేవు. ఇంక అట్లాంటి ఇంట్లో సంతోషమేముంటుంది చెప్పు. అందుకే ఎంత కష్టమైనా ఈ నిర్ణయానికి వచ్చాను. ప్లీజ్ ఇంక నన్ను కలిసే ప్రయత్నం చేయకు" అంటూ మరో మాటకు తావివ్వకుండా వెళ్లిపోయింది.

టైము కాని టైములో ఏదో పోగొట్టుకున్నవాడి మాదిరి ఇంటికివచ్చిన కొడుకును చూసి "ఏమైందిరా! వంట్లో బాగాలేదా. రోజూ ఒక్కటే తిప్పట. అలసిపోయుంటావు. పోయి పడుకో. కాఫీ తెస్తాను" అంటూ "ఒసేయ్ స్రవంతీ! రోజూ బయటకు తిప్పమని అన్నయ్యను అలా విసిగించకు. చూడు వాడెట్లా వడిలిపోయాడో" అని విసుక్కుంది మాణిక్యమ్మ.

దిగాలుగా వుంటున్న కొడుకును చూసి తాము వెళ్లిపోయే రోజులు దగ్గర పడుతున్నాయని దిగులు పెట్టుకున్నాడు పిచ్చి సన్యాసి అనుకుంది. అంతకు మించిన ఆలోచనలు ఆమెకు రావు, రాలేవు.




***

ఆ రోజు ఆఫీసు నుండి ఇంటికి వస్తూ వుంటే దోవలో సాంద్రా కనబడింది ఎవరో ఒక నల్లబ్బాయితో చేయిచేయి కలిపి నడుస్తూ. ఎంత త్వరగా అన్నీ మర్చిపోయింది ఈ పిల్ల! తనేమో అమ్మా వాళ్లతో కూడా సరిగ్గా మాట్లాడడంలేదు. ఎంత పిచ్చి!

కొంతలో కొంత నయం అమ్మతో ఈ మాట అనలేదు. ఇటు కన్నకొడుకు మాట కాదనలేక అటు భర్త పోయినప్పటి నుండి తనను ఆదుకున్న అన్న మనసు నొప్పించలేక అడకత్తెరలో పోక మాదిరి రెండు విధాల బాధపడిపోయేది ఆమె. నలుగురితో కలసి వున్న తను వంటరితనంతో సాంద్రాకు దగ్గరయ్యాడేగానీ నిజంగా తమ ప్రవృత్తులు, పరిస్థితులు కలవగలవా? వాళ్ల ఆలోచనా సరళి వేరు, పద్ధతులు వేరు. మొన్నటికి మొన్న సాంద్రా చెల్లెలి పెళ్లిలో మీ అమ్మమ్మ కనబడలేదే అని అడిగితే "ఓ మా అమ్మమ్మా? తను తన బాయ్‌ఫ్రెండ్‌తో యూరప్ టూరు వెళ్లింది" అని ఎంతో కాజువల్‌గా చెప్పేసరికి తను గుడ్లు తేలేసాడు. అమ్మమ్మేమిటి బాయ్‌ఫ్రెండ్ ఏమిటి? ఈ వయసులో అతనితో షికార్లేమిటి? తలుకుంటే తనకే కంపరం పుడుతోందే! మరి మన వైపు పెద్దలు ఈ విషయాలు ఎలా భరిస్తారు?

స్రవంతి పుట్టిన మూడునెలలకు నాన్న చనిపోతే ఇంతవరకూ తమ భవిష్యత్తు తప్ప తనకంటూ ఒక జీవితం అంటూ వుంటుందన్న మాట కూడా అనుకోలేదు అమ్మ. ఎంత తేడా మనకూ వాళ్లకూ. ఈ ఉత్తరం దక్షిణం ధృవాలను కలపాలని తను ఆలోచించడం ఎంత పొరపాటు. అయినా తాను నిజంగా ఆలోచించి వుంటే ఈ నిర్ణయం తీసుకుని వుండేవాడు కాదేమో. అంతా మన మంచికేనని అమ్మ అనే మాట ఈ రోజు నిజంగా నిజమయింది. ఒంటరితనం మనుషులను ఎంత ఆలోచనా రహితులుగా చేస్తుంది.

లేకుంటే తనేమిటి? తను పెరిగిన వాతావరణం ఏమిటి? ఈ సాంద్రాతో సంసారం సాఫీగా జరిగేదేనా? స్నేహం వేరు, సంసారం వేరు. అందరికీ దూరంగా ఉండడంతో మనిషి సాంగత్యానికి మొహం వాచిపోయి ఆత్మీయత కోసం అర్రులు చాస్తూ తానీ తొందరపాటు నిర్ణయం తీసుకున్నాడు కానీ అమ్మ వాళ్లను చూసిన తరువాత మనసు మళ్లీ తన పూర్వపు పద్ధతులనే కాంక్షిస్తోందన్న అసలు నిజాన్ని అవగాహన చేసుకున్నాడు. అందుకే అమ్మ మేనమామ కూతురు మనోరమతో పెళ్లి ప్రస్తావన తేగానే 'నీ మాటనే నేనెప్పుడు కాదన్నాను' అన్నాడు ఒకింత సిగ్గుతో.

★